


# శాస్త్రీయ దృక్పథం

## కొన్ని ప్రశ్నలూ - జవాబులూ

# పాఠకుల ప్రశ్నలూ రంగనాయకమ్మ జవాబులూ

[ 2 పుస్తకాలు కలిసిన సంపుటం]

రంగనాయకమ్మ

# శాస్త్రీయ దృక్పథం

## కొన్ని ప్రశ్నలూ - జవాబులూ

# పాఠకుల ప్రశ్నలూ
# రంగనాయకమ్మ జవాబులూ

**[ 2 పుస్తకాలు కలిసిన సంపుటం]**







## రంగనాయకమ్మ

**స్వీట్ హోమ్ పబ్లికేషన్స్**
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
**హైదరాబాదు - 500 033**

**శాస్త్రీయ దృక్పథం**
ప్రశ్నలూ - జవాబులూ
**పాఠకుల ప్రశ్నలూ**
**రంగనాయకమ్మ జవాబులూ**
**[ 2 పుస్తకాల సంపుటం ]**

పేజీలు : 215
[ రాయల్ సైజులో
హార్డ్ బౌండ్ తో ]
ధర : 60 రూ.లు

రచనా కాలాలు :
ముందు మాటల్లో చూడండి!

**2** పుస్తకాలు కలిసిన
ఈ సంపుటానికి,
కంపోజింగ్ & పేజ్ మేకప్ :
**ఎమ్. శారద**

ఈ సంపుటానికి,
మొదటి ముద్రణ : 2012 ఫిబ్రవరి

ముద్రణ :
చరితా ఇంప్రెషన్స్
1-19-1126/బి,
ఆజామాబాదు ఇండిస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 520 020.

బైండింగ్:
వై.వి.రెడ్డి బైండింగ్ వర్క్స్
మూసారాంబాగ్, హైదరాబాదు - 36
(ఫోన్: 040-65162429)

ప్రతులకు :
అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు
విజయవాడ - 520 002
(ఫోన్ : 0866-2431181)

రంగనాయకమ్మ అడ్రసు :
76, లేక్ సైడ్ కాలనీ
( దుర్గం చెరువు దగ్గిర )
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# 1 వ పుస్తకం
# శాస్త్రీయ దృక్పథం

## ముందు మాట

**[** మొదటి ముద్రణకు 1979 లో రాసినది **]**

పాఠకులు అడిగిన ప్రశ్నలూ, నేను ఇచ్చిన జవాబులూ కలిసిన పుస్తకం ఇది.

**"ప్రజాతంత్ర"** వార పత్రికలో 'అన్నీ సందేహాలే' శీర్షిక కింద,

**(4-1-1976** సంచిక నించీ, **29-2-1976** వరకూ);

**"ప్రజాసాహితి"** మాస పత్రికలో 'చర్చా వేదిక' శీర్షిక కింద,

**(1977** ఆగస్టు సంచిక నించీ **1979** మే సంచిక వరకూ)

పాఠకుల ప్రశ్నలకు నేను జవాబులు ఇచ్చాను.

'ప్రశ్నల్నీ - జవాబుల్నీ' పుస్తకంగా తెచ్చేటప్పుడు,

ఈ పుస్తకానికి 'శాస్త్రీయ దృక్పథం' అని పేరు పెట్టాను.

'శాస్త్రీయ దృక్పథం'—అనడంలో నా ఉద్దేశ్యం 'మార్క్సిస్టు దృక్పథం'అనే.

'మార్క్సిజం'— మానవ సంబంధాల గురించి తార్కికంగా వివరిస్తుంది.

అందుకే అది, సమాజానికి సంబంధించిన 'శాస్త్రం' అవుతుంది.

సమాజంలో ఏ నాటి నించో 'శ్రమ దోపిడీ' అనేది సాగుతోందనీ; మనుషులు— 'యజమానులూ—శ్రామికులూ' అనే వర్గాలుగా విడిపోయి వున్నారనీ; ధనిక—పేద భేదాలకు అదే కారణమనీ— మార్క్సిజం వివరిస్తుంది.

యజమాని వర్గం— ఏ శ్రమలూ చెయ్యకుండా, 'భూమి కౌళ్ళూ - వడ్డీలూ— లాభాలూ' అనే 'దోపిడీ ఆదాయాల' ద్వారా జీవిస్తూ వుంటుంది. ఆ ఆదాయాలు 'స్వంత శ్రమ' లేకుండా వచ్చే ఆదాయాలు. అవి శ్రామిక ప్రజల శ్రమల్లో భాగాలు.

తను ఒక శ్రమ చేస్తూ, ఆ శ్రమ కోసం వచ్చే 'జీతం'తో జీవించే వ్యక్తి — శ్రామికుడు (స్త్రీ అయినా, పురుషుడైనా).

'జీతం'తో గాక, భూమి కౌళ్ళతో గానీ, వడ్డీ లాభాలతో గానీ జీవించే వ్యక్తులు — ఇతరుల శ్రమల్ని దోపిడీ చేస్తూ జీవించే వ్యక్తులు.

'శ్రామికులు' అంటే, యజమానుల దగ్గిర ఏ శ్రమ చేసినా వాళ్ళు శ్రామికులే. శారీరక శ్రమలు అయినా, మేధాశ్రమలు అయినా; పారిశ్రామిక శ్రమలు అయినా, వ్యవసాయ శ్రమలు అయినా; ఉత్పాదక శ్రమలు అయినా, అనుత్పాదక శ్రమలు అయినా; వాళ్ళు స్త్రీలు అయినా, పురుషులు అయినా; ఇలా, ఏదో ఒక శ్రమ చేస్తూ, 'జీతం' పొందే వాళ్ళందరూ శ్రామికులే.

ఈ శ్రామికులు — ఒకప్పుడు 'బానిసలు'గా వుండేవారు; తర్వాత దశలో కౌలు రైతులుగా అయ్యారు. ఇప్పుడు 'కార్మికులు'గా వున్నారు. సారాంశం అప్పుడూ ఇప్పుడూ ఒకటే.

శ్రామిక వర్గం, తన కోసం తను శ్రమ చేసుకుంటూ, యజమాని వర్గం కోసం కూడా శ్రమ చేస్తుంది. అంటే, యజమాని వర్గం, శ్రామిక వర్గం చేసే శ్రమల మీదే జీవిస్తూ

వుంటుంది. ఇదే - 'శ్రమ దోపిడీ'! — కానీ, ఈ విషయం, మార్క్సు గ్రహించి చెప్పేవరకూ ఏ వర్గానికీ తెలీదు.

'శ్రమదోపిడీ'ని అర్థం చేసుకోవడం అంటే, దాన్ని తీసివేసే మార్గాన్ని కూడా అర్థం చేసుకోవడమే.

ఏ మనిషి అయినా శ్రమ చెయ్యకుండా జీవిస్తున్నాడంటే, ఇతరుల శ్రమని దోపిడీ చేస్తూ జీవిస్తున్నాడని అర్థం. ఆ దోపిడీ ఆగాలంటే, ఆ మనిషే స్వయంగా శ్రమ చెయ్యాలి. తన శ్రమ మీదే తను జీవించాలి.

ప్రతీ మనిషీ శ్రమ చేస్తే అప్పుడు యజమానులూ వుండరు, శ్రామికులూ వుండరు. అందరూ ఒకటే. అప్పుడు వర్గ భేదాలే వుండవు. అదే 'నూతన సమాజం'. అదే 'సమానత్వం'. ఈ మౌలికమైన మార్పు, మానవ సంబంధాల్లో వున్న ఏ వైరుధ్యాన్ని అయినా, ఏ సమస్యని అయినా, పరిష్కరించ గలుగుతుంది.

అయితే, ఈ మార్పు జరగడానికి, దోపిడీతో జీవిస్తోన్న యజమాని వర్గం అంగీకరించదు. ఏ శ్రమా చెయ్యకుండా జీవించాలనేదే దాని లక్ష్యం.

'దోపిడీ' నించి తనని తను విముక్తి చేసుకోవలసిన అవసరం శ్రామిక వర్గానిదే! ఆ పని అది, యజమాని వర్గం మీద పోరాటాల ద్వారానే చెయ్యాలి.

ఒకప్పటి బానిసల వర్గం, తన పోరాటాల ద్వారానే 'బానిసత్వం' నించి బైటపడి క్రమంగా కార్మిక వర్గంగా మారింది. కానీ, ఇప్పటికీ కార్మిక వర్గం కూడా శ్రమ దోపిడీకి గురి అవుతూనే వుంది. ఆ దోపిడీని వదిలించుకునే వరకూ కూడా, అంటే యజమాని వర్గం దోపిడీతో జీవించే అవకాశాలు లేకుండా చెయ్యగలిగే వరకూ కూడా, ఈ పోరాటం సాగవలసే వుంటుంది.

శ్రామిక వర్గం పోరాడేది — తనని ఇంకో వర్గం దోచుకోకుండా చేసుకోవడం కోసం! కానీ, ఈ పోరాటం, దోపిడీ వర్గాన్ని కూడా అది చేసే దుర్మార్గం నించి విముక్తి చేస్తుంది.

శ్రామిక వర్గం చేసే పోరాటమే మొత్తం మనుషులందరికీ ఒకే రకపు హక్కులూ, ఒకే రకపు బాధ్యతలూ, వుండేలాగ చేస్తుంది. అంటే, మనుషుల మధ్య సమానత్వం ఏర్పరుస్తుంది. ఆ రకంగా, శ్రామిక వర్గ పోరాటం, దోపిడీ సమాజాల నించీ పూర్తిగా భిన్నమైన సమ సమాజాన్ని ( కమ్యూనిస్టు సమాజాన్ని ) నిర్మించ గలుగుతుంది.

ఆ నూతన సమాజంలో, సోషలిజం — ప్రారంభ దశ. కమ్యూనిజం — ఉన్నత దశ. ఇదంతా మానవ సంబంధాల గురించి, మార్క్సిజం, తార్కికంగా ఇచ్చే జ్ఞానం. అందుకే ఇది — సరైన, శాస్త్రీయమైన జ్ఞానం.

'శాస్త్ర జ్ఞానం' అన్నా, 'శాస్త్రీయ దృక్పథం' అన్నా, ఇలాంటి మాట ఏది అన్నా, వాటి అర్థం ఒకటే.

'శాస్త్ర జ్ఞానం' (సైన్స్) అన్నప్పుడు, సాధారణంగా — చాలా మంది, 'ప్రకృతి'కి సంబంధించిన విషయాల్ని సరిగా గ్రహించడం — అని మాత్రమే భావిస్తారు. నాస్తికులూ హేతువాదులూ ప్రధానంగా ప్రకృతి విషయాల్ని మాత్రమే వివరిస్తారు. దాని వల్ల, 'శాస్త్ర జ్ఞానం' అనగానే, అది కేవలం దేవుడూ – మతమూ – మహిమలూ వంటి విషయాల్ని వ్యతిరేకించేదిగా మాత్రమే కనపడుతుంది.

నాస్తికులూ హేతువాదులూ సామాజిక విషయాల గురించి బొత్తిగా మాట్లాడరని దీని అర్థం కాదు. కొన్ని సందర్భాల్లో ఆ విషయాలు కూడా మాట్లాడతారు. కానీ, వారు, 'వర్గ భేదాల' గురించీ, 'శ్రమ దోపిడీ' గురించీ, చెప్పలేరు కాబట్టి, సమాజం గురించి వారు

చెప్పేది చాలా పరిమితుల్లోనే వుండిపోతుంది. అందులో చాలా విషయాలు అమలులో వున్న దోపిడీ సంబంధాలనే సమర్థించేవిగా, పొరపాటుగా వుంటాయి. 'శ్రమ దోపిడీ' గురించి తెలియకపోవడం వల్లనే ఇలా జరుగుతుంది. అసలు నిజం తెలియ కుండా, అమలులో వున్నదాన్ని మాత్రమే చూసి మాట్లాడితే, అది 'శాస్త్ర జ్ఞానం' అవదు.

'ప్రకృతి' కే కాదు, 'మానవ సమాజానికి' కూడా ఒక క్రమం వుంది. మానవులు 'శ్రమ' చేస్తారు కాబట్టి, ఆ శ్రమ సంబంధాలు ఎలాంటి స్వభావంతో వున్నాయీ— ( దోపిడీ సంబంధాలుగా వున్నాయా, దోపిడీ లేని సంబంధాలుగా వున్నాయా ) — అనే దాన్ని బట్టే, సమాజంలో విషయాలన్నీ ఆధారపడి వుంటాయి.

మానవ సమాజంలో, ప్రారంభంలో దోపిడీ లేదు. క్రమంగా అది వచ్చింది. ఈ నాటికీ ఇంకా సంబంధాలు ఆ విధంగానే సాగుతున్నాయి. దోపిడీని తీసివేసినప్పుడే మానవ సంబంధాలు సమానత్వంతో సాగుతాయి. — ఇదంతా మానవ సమాజానికి సంబంధించిన శాస్త్ర జ్ఞానం.

ఒక క్రమత్వం కలిగిన ప్రకృతిలో ప్రతీ చిన్న విషయమూ ఆ క్రమత్వానికి లోబడి వున్నట్టే, ఒక క్రమత్వం కలిగిన మానవ సమాజంలో కూడా ప్రతీ అంశమూ ఆ క్రమత్వానికి లోబడి, దానికి తగిన విధంగానే వుంటుంది.

కేవలం ప్రకృతి గురించే గాక, ఇటు సమాజం గురించి కూడా వాస్తవిక విషయాల్ని అర్థం చేసుకుని, అన్ని విషయాల్నీ ఆ దృక్పథంతో చూడగలిగినప్పుడే, అది 'శాస్త్రీయ దృక్పథం' అవుతుంది.

పాఠకులు అడిగిన ప్రశ్నలకు జవాబు లివ్వవలసి వచ్చినప్పుడు, ప్రతీ ఒక్క ప్రశ్నకీ జవాబు నా చేతిలో సిద్ధంగా లేదు. కొన్ని జవాబుల కోసం ఎంతో చదవవలసి వచ్చింది. దాని వల్ల, నే నెంతో నేర్చుకోగలిగాను. విషయం నాకు స్పష్టం అయిన తర్వాతే ఆ జవాబులు రాశాను.

కొన్ని జవాబుల్ని మొదట కొంచెం పొరపాటుగా చెప్పి, (పత్రికల్లో ఇచ్చి నప్పుడు), తర్వాత వాటిని సరిదిద్దుకున్నాను. అలాంటి వాటిలో సరైన జవాబుల్నే ఇక్కడ (ఈ పుస్తకంలో) ఇస్తున్నాను.

ఈ జవాబుల్లో చాలా భాగం "ప్రజాసాహితి" పత్రికలో ఇచ్చినవి కావడం చేత, "ప్రజాసాహితి"లో ప్రచురించిన రచనలకు సంబంధించిన ప్రశ్నలు కూడా కొన్ని ఇందులో వున్నాయి. ఆ ప్రశ్నలు, సాహిత్యానికి సంబంధించినవి. తప్పనిసరిగా చర్చించదగ్గవి.

"ప్రజాసాహితి"లో జవాబులిస్తున్నప్పుడు, పాఠకులు అడిగిన ప్రశ్నల్లో ఎక్కువ భాగం, 'కమ్యూనిస్టు రాజకీయాల' గురించే. 'కమ్యూనిజం' గురించి ఎన్నో విషయాలు తెలుసు కుందామనే నిజమైన ఆసక్తి అనేక మంది పాఠకుల్లో కనబడింది. కానీ, 'ప్రజాసాహితి' వంటి సాహిత్య పత్రిక పరిధిలో అటువంటి ప్రశ్నలకు ఇంకా ఎక్కువగా, తగిన విధంగా జవాబులివ్వడం సాధ్యం కాదు గనక, కొన్ని మంచి ప్రశ్నలకు కూడా జవాబులు ఇవ్వలేదు.

పాఠకులకు కమ్యూనిస్టు సిద్ధాంతం గురించి బోధించాల్సిన బాధ్యత ప్రధానంగా 'కమ్యూనిస్టు పత్రికల' మీద వుంటుంది. కమ్యూనిస్టు పత్రికలు "ప్రశ్నలూ – జవాబులూ" శీర్షికల్ని నిర్వహిస్తే, చాలా ఉపయోగకరంగా వుంటుంది. పాఠకులకు చాలా చెప్పవచ్చు.

ఒక విషయానికి సంబంధించిన అసలు కారణాలు తెలిసిపోతే, దాన్ని గురించి ఇక ప్రశ్నలు వుండవు. 'సమాజం' గురించి కూడా అంతే.

రంగనాయకమ్మ, 5-7-1979 ★

# 3 వ ముద్రణకు 'ముందు మాట'

ఈ పుస్తకంలో జవాబులన్నీ నావి. మరి, 'ప్రశ్నలు' ఎవరివి?— ఎవరివో ఇంతకు ముందు చెప్పలేదు. ప్రశ్నలు అడిగిన పాఠకుల పేర్లు కూడా ఈ పుస్తకంలో ఇవ్వకపోవడం చాలా పొరపాటైంది. ఈ పొరపాటు 1 వ, 2 వ ముద్రణల్లో కూడా జరిగింది. ఈ 3 వ ముద్రణలో, ఆ పొరపాటుని సవరించుకోవాలని ప్రయత్నించాను. అయితే, "ప్రజాతంత్ర" పత్రికలు దొరకక పోవడం వల్ల, ఆ పత్రికల నించి పేర్లు సంపాదించడం సాధ్యం కాలేదు. "ప్రజాసాహితి" పత్రిక నించి మాత్రమే పేర్లు సంపాదించడం సాధ్యమైంది. ఆ భాగంలో మాత్రమే పేర్లు ఇవ్వగలిగాను. పొరపాటుని పూర్తిగా సవరించుకోవడం సాధ్యం కాలేదు.

ఈ పుస్తకంలో వున్న ప్రశ్నలన్నీ ప్రధానంగా దోపిడీ, రాజకీయాలూ, ప్రజలూ, ప్రభుత్వమూ, ప్రజాస్వామ్యమూ, సోషలిజమూ, కమ్యూనిజమూ, విముక్తీ— వంటి విషయాలకు సంబంధించినవే. ఈ విషయాలన్నీ మార్క్స్ రాసిన "కాపిటల్" ద్వారానే సరిగా అర్థమవుతాయి. 'కాపిటల్' చదవకుండా ఎన్ని పుస్తకాలు చదివినా, 'దోపిడీ'నీ, 'శ్రమ సంబంధాల్నీ' అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. కాబట్టి, 'కాపిటల్' చదవాలి! 'కాపిటల్' కి నేను రాసిన 'పరిచయం' ఇప్పుడు తెలుగులో అందుబాటులో వుంది. మొదట దాన్ని అర్థం చేసుకుంటే, ఈ పుస్తకంలో అడిగినలాంటి ఎన్నో రకాల ప్రశ్నలకు జవాబులు తెలుస్తాయి. ఇంకా శ్రద్ధతో, మార్క్స్ ఒరిజినల్ 'కాపిటల్' ని చదువుకోవాలి. 22-10-1993

# మళ్ళీ 'ముందు మాట'
## [ 4 వ ముద్రణ సమయంలో ]

ఈ పుస్తకం ఇప్పుడు మళ్ళీ చదివాను. కొన్ని జవాబుల గురించి ఏమనిపించిందంటే— ఈ జవాబులు ఇప్పుడు చెప్తే ఇంకా తేలిగ్గా అర్థమయ్యేటట్టు చెప్పేదాన్ని— అనిపించింది.

కొన్ని జవాబుల గురించి— 'కొంచెం క్లుప్తంగా చెప్పవలసింది' అనిపించింది. కొన్ని మాటల గురించి— 'సవరించాలి' అనిపించింది.

ఈ అనిపించడాలన్నీ పాఠకులకు ఇంకా సరిగానూ తేలిగ్గానూ అర్థం అవడానికే. అలాంటప్పుడు, ఆ మార్పులు చెయ్యడమే మంచిది కదా?— కాబట్టి, అలాగే చేశాను. అక్కడక్కడా కొన్ని వాక్యాలు తగ్గించడమూ, కొన్ని చోట్ల కొత్త వాక్యాలు రాయడమూ, కొన్ని మాటల్ని సవరించడమూ లేదా తీసి వెయ్యడమూ— ఇలా, ఈ రకం మార్పులు చేశాను. ఇదంతా ప్రతీ జవాబు లోనూ కాదు, కొన్ని చోట్ల మాత్రమే. కొన్ని జవాబుల్ని పూర్తిగా కొత్తగా రాశాను, పాత వాటిని తీసేసి.

**1** వ ముద్రణకు రాసిన 'ముందు మాట'లో కూడా కొన్ని పేరాలు మార్చి, కొత్త పేరాలు రాశాను.

మనకు సరిగా తెలీని పరాయి భాషలో ఏదైనా రాయాలంటే, ఏ సందర్భానికి ఏ మాట వాడాలో కొన్ని చోట్ల చక్కగా నిర్ణయించుకోలేం కదా? తెలిసీ తెలీని భాషలో అలా జరగడం సహజమే. కానీ, పరాయి భాషలోనే కాదు, మాతృ భాషలో కూడా అలాంటి ఇబ్బంది వుంటుందని, నా గత పుస్తకాలు చూసుకున్నప్పుడు నాకు చాలా సార్లు అనిపించింది. "అయ్యో! ఇక్కడ ఈ మాట ఎందుకు వాడాను? ఇది ఈ సందర్భానికి ఎలా సరిపోతుంది?" అనిపించిన సందర్భాలు చాలా వున్నాయి. అలాంటి అసంతృప్తులు చాలా ఎదురయ్యాయి.

అంటే, భాషని, రచనలో సందర్భోచితంగా వాడడం అనేది, అది మాతృ భాషే అయినా, క్రమంగా అలవాటవుతుందే గానీ ప్రారంభం నించే అలా జరగదన్నమాట! కానీ, 'ప్రతిభావంతులైన' రచయితల విషయంలో ఇలా జరగదనుకుంటాను. ఇది, అందరికీ వర్తించకపోవచ్చు. నా పుస్తకాల్లో మాత్రం భాష విషయంలో కొన్ని చోట్ల నాకు చాలా అసంతృప్తి కలిగింది. 27-3-2003

ఈ సంపుటం ద్వారా, ఈ మొదటి పుస్తకానికి, ఇది 5 వ ముద్రణ

ఈ సంపుటిలో, కొన్ని కొత్త ఫుట్ నోట్లు రాశాను. ★

# శాస్త్రీయ దృక్పథం

## కొన్ని ప్రశ్నలూ – జవాబులూ

**[ 'ప్రజాతంత్ర' వార పత్రికలో, 4-1-1976 నించి, 29-2-78 వరకూ ] ★**

**ప్రశ్న :** కొత్త విశ్వవిద్యాలయాలు ఏర్పడకుండా చూడడం ప్రభుత్వ అభిమతం కాదనీ, వాటిని అనుమతించేటప్పుడు జాగ్రత్తగా అన్ని విషయాలూ పరిశీలించడం ముఖ్యమనీ, లేకపోతే విద్యావంతు లెక్కువై తీవ్ర అసమానతలు తలెత్త గలవనీ, విశాఖలో విలేఖరులకు తెలియపరచిన కేంద్ర విద్యా మంత్రి గారి అభిప్రాయం ఎంత వరకు సమర్థనీయం?

**జవాబు :** విద్యాలయాలను అనుమతించే ముందు "జాగ్రత్తగా అన్ని విషయాలూ పరిశీలించడం" అంటే ఏమిటో, ఏ యే విషయాలు పరిశీలించడమో ఏమైనా వివరంగా చెప్పారా విద్యామంత్రి గారు? 'విద్యావంతులెక్కువైతే తీవ్ర అసమానతలు తలెత్తుతాయ'ని చెప్పడం ఎంత మాత్రమూ సమర్థనీయం కాదు. ఇది, నూటికి నూరు పాళ్ళూ వ్యతిరేకించవలసిన విషయం. ఆ "అసమానతలు" పోవాలంటే ఏం చెయ్యాలో మార్గం ఆలోచించాలిగానీ, విద్యావంతులు ఎక్కువ కాకుండా చేసుకుంటామా?- చదువుకునే వాళ్ళకు ఉద్యోగాలు చూపించలేక చెప్పే అవక తవక కబుర్లు అవి.

**ప్ర :** ప్రతి రాజకీయ నాయకుడూ విద్యార్థుల్ని రాజకీయాలలో ప్రవేశించ వద్దంటాడు. కానీ, ప్రతి రాజకీయ నాయకుడూ విద్యార్థుల వెంట పడుతూనే వుంటాడు. ఎందుచేత?

**జ :** తన రాజకీయాల్లోనే గానీ, రెండో నాయకుడి రాజకీయాల్లో ప్రవేశించవద్దని గావున్ను.

**ప్ర :** రచయిత అంతరంగిక ప్రపంచా నికీ, అతను సృష్టించే పాత్రలకూ వున్న సంబంధం ఎటువంటిది?

**జ :** కొందరు రచయితలలో, ఆ రెండు విషయాలకూ కొంత సంబంధం వుంటుంది. కొందరి విషయంలో, ఏమీ వుండదు. అది ఆ రచయితల్ని బట్టి వుంటుంది.

**ప్ర :** "మానవుడే మహనీయుడు" అని ఒక రచయిత అన్నాడు. చంద్ర మండలంపై కాలు పెట్టినంత మాత్రాన మానవుడు మహనీయుడు అవుతాడా?

**జ :** చంద్ర మండలం మీద కాలు పెట్టక ముందు కూడా మానవుడు మహనీయుడే! 'మహనీయుడు' అంటే, ప్రకృతిలో ఇతర ప్రాణుల కన్నా - అనే అర్థమే తీసుకోవాలి. ప్రకృతిలో సమస్త జీవ రాసుల లోనూ మానవుడే తెలివి గలవాడు. చంద్ర మండలం మీద కాలు పెట్టడం కన్నా అద్భుతమైన పనులు ఇంకా ముందు కాలంలో మానవుడు చెయ్యగలడు. మానవుడు మహనీయుడు కాబట్టే జంతు దశ నించి మానవత్వం వేపు క్రమంగా అభివృద్ధి చెందుతూ వున్నాడు.

**ప్ర :** "కవిత్వాన్ని (రచనలను) రాజకీయ సిద్ధాంతాల కోసం చదవము. అలా గయితే, మార్క్సు మున్నగు వాళ్ళు కూడా కవులు అయివుండే వారు." - ఇది గుంటూరు శేషేంద్రశర్మగారి వ్యాఖ్య. మీ అభిప్రాయం?

**జ :** కవిత్వాన్నీ, రచనల్నీ రాజకీయ సిద్ధాంతాల కోసం చదివినా చదవక పోయినా, వాటిలో రాజకీయ సిద్ధాంతాలు తప్పనిసరిగా ఉంటాయి. ప్రతీ రచనా, ప్రతీ కవిత్వం, ఏదో ఒక సమాజాన్నీ, ఒక జీవిత విధానాన్నీ, కొన్ని భావాల్నీ, చూపిస్తుంది. అందులోనే "రాజకీయ సిద్ధాంతం" వుంటుంది. అంటే ఆ కవిత్వంలో భావం ఒక సిద్ధాంతం పక్షాన నిలబడుతుంది. చదివే వ్యక్తికి ఆ రచనలో సిద్ధాంతమేమిటో గ్రహించడం తెలియనంత మాత్రాన అందులో సిద్ధాంతమే లేనట్టు కాదు.

★ " ప్రజాతంత్ర " లో ప్రశ్నలు అడిగిన వారి పేర్లని కూడా పుస్తకంలో ఇవ్వాలనే జ్ఞానం ఆ నాడు లేక పోయింది. ఆ జ్ఞానం వచ్చినప్పుడు ఆ పత్రికలు దొరకలేదు. ఎప్పటికైనా ఆ పత్రికలు దొరికి, ఆ పేర్లు దొరికితే, ఆ తర్వాత వచ్చే పునర్ముద్రణ నించీ ఆ పేర్లు కూడా చేరుస్తాను, ప్రశ్నల ముందు. ★

"కవిత్వాల్లో రాజకీయ సిద్ధాంతాలు వుంటే, రాజకీయ సిద్ధాంతాలు రాసే వాళ్ళంతా కవులు గారా?" అనే వాదం గొప్ప తర్కం లాగా కనబడు తుంది గానీ, అందులో చాలా పొరపాటు వుంది.

'కవిత్వం'లో సిద్ధాంతం మాత్రమే వుండదు. ఇంకా అనేక కోణాలు వుంటాయి. కవితా వస్తువూ, దాన్ని నడపడానికి ఎంచుకొన్న శిల్పం, శైలీ, భాషా, పదాల కూర్పూ, కవి రచనా శక్తీ, ఇలా ఎన్నో లక్షణాలు వుంటాయి. వాటి వల్ల అది "కవిత్వం" అవుతుంది. ఒక సిద్ధాంతం కోసమే రాసిన పుస్తకా లలో, కవితా వస్తువూ, పాత్రలూ, వాటి నడకా, జీవితం, ఇవేమీ వుండవు. అది కవిత్వం ఎలా అవు తుంది? కవిత్వంలో ఏదో ఒక సిద్ధాంతం ఉండడం నిజం. కానీ, సిద్ధాంతాల మీద రాసే వాళ్ళంతా కవులు అవుతారనే వాదానికి అర్థం లేదు.

**ప్ర:** ఉత్తమ సాహిత్యాన్ని అందరికీ అందు బాటులో వుండేలా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న ఏదైనా సాహితీ సంస్థ జంట నగరాలలో వున్నదేమో తెలియ పరుస్తారా?

**జ:** "ఉత్తమ సాహిత్యం" అని మీరు దేన్ని అనుకుం టున్నారో నాకు తెలీదు. నేను ఉత్తమ సాహిత్యం అనుకునేది మీకు ఉత్తమంగా ఉంటుందో లేదో నాకు తెలీదు. పైగా "అందరికీ" ఉత్తమ సాహిత్యంగా వుండే సాహిత్యం ఏదీ వుండదు. కొందరికి— భక్తి సాహిత్యమే ఉత్తమ సాహిత్యం అయితే, కొందరికి నాస్తికత్వాన్ని చెప్పేదే ఉత్తమ సాహిత్యం అవుతుంది. కాబట్టి, మీకు ఎటువంటి సాహిత్యం ఉత్తమంగా తోస్తుందో చెప్తే, అటువంటి సాహిత్యానికి కృషి చేసే సంస్థ ఏదైనా వుంటే చెప్పగలుగు తాను.

**ప్ర :** మన దేశంలో నిరుద్యోగ సమస్య ఇంతగా పెరగటానికి కారణం స్త్రీలే. స్త్రీలు అన్ని రంగా లలో ముందుకు వచ్చి వుద్యోగాలు చేయుట వలన పురుషులకు వుద్యోగాలు లేకుండా వున్నా యంటాను. మీరే మంటారు?

**జ :** అంతే కాదు. మీరు ఇంకో సంగతి మరిచి పోయారు. ఈ ఆర్థిక ఇబ్బందులకూ, అధిక ధరలకూ కూడా కారణం స్త్రీలే. స్త్రీలు కూడా 'అన్నం' తినడం వల్ల పురుషులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సరుకుల ధరలు ఎక్కువై పోతున్నాయి. స్త్రీలు తిండి తినడం వల్లనే పురుషులకు తిండి చాలకుండా వుంది. దీనికి పరిష్కారం ఏమిటంటే, స్త్రీలు తిండి మానెయ్యాలి. "ఎవ్వరూ మానొద్దు. స్త్రీలకూ, పురుష లకూ కూడా తిండి వుండాలి" అని ఎవరన్నా మూర్ఖులు వాదిస్తారేమో! అది తప్పే. స్త్రీలకు తిండి పనికిరాదు. తిండి పురుషులకు మాత్రమే వుండాలి.

"సుబ్బారావు వుద్యోగానికి రాబట్టే వెంక ట్రావుకి వుద్యోగం లేకుండా పోయింది. సుబ్బారావు వుద్యోగా నికి రాకపోతే వెంకట్రావుకి తప్పకుండా ఉద్యోగం దొరికేది."

"మరి సుబ్బారావు మాటేమిటి?"

"సుబ్బారావు కెందుకూ? వెంకట్రావు కుంటే చాలు."

"ఇద్దరికీ వుండొద్దూ? ఎవరి పొట్ట వాళ్ళ దేగా?"

"ఏం అక్ఖర్లేదు. సుబ్బారావు, వెంకట్రావుని యాచిస్తూ బతికితే సరి."

ఇదిగో, ఇంత 'ఘనంగా' వుంది మీ వాదం! స్త్రీలు కూడా మనుషులే అయితే, పురుషులకు వుండే అన్ని అవకాశాలూ వాళ్ళకి కూడా వుండాలని మీ కెందుకు తోచలేదు?

**ప్ర :** 'కృణ్వంతో విశ్వమార్యం' – 'ప్రపంచ కార్మికు లారా! ఏకంకండి'— ఈ రెండు నినాదాలలో గల భేద మేమి?

**జ :** రెండో నినాదమైతే చక్కగానే తెలుస్తోంది. ఆ మొదటిదేవిటో, అందులో ఏం రహస్యాలున్నాయో తెలిస్తే కదా భేదాలూ, అర్థాలూనూ! దాని అర్థం కూడా మీరు రాయవలసింది.

**ప్ర :** కమ్యూనిస్టు అయినంత మాత్రాన నాస్తికుడు కావాలా? రెండింటికీ సంబంధం ఏమిటి?

**జ :** 'నాస్తికుడు' అంటే ఏమిటో ఎవరికైనా తేలి గ్గానే తెలుస్తుంది కదా? ప్రకృతికి సృష్టి కర్త లేదు; అంటే, 'దేవుడు లేడు' అనే అవగాహనతో వుండేవాడే నాస్తికుడు కదా? అలాగే, కమ్యూనిస్టు కూడా నాస్తికుడే. ఎందుకంటే, కమ్యూనిస్టు సిద్ధాంతం కూడా సృష్టి కర్తని అంగీకరించని భౌతిక సిద్ధాంతమే. అలాంటి సిద్ధాంతాన్ని అంగీకరించే వ్యక్తి భౌతిక వాదిగానే వుండాలి కదా? ఆ రకంగా, కమ్యూనిస్టు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1017**

* * *

**Read other books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**